మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# ప్రజల్లో చైతన్యాన్ని రగిలించిన గాయకుడు

### గద్దర్ జయంతి వేడుకలో డిపిఆర్ఓ పి.శ్రీనివాస్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 31 ప్రభాతవార్త :** తన ఆటపాటలతో ప్రజల్లో చైతన్యాన్ని రగిలించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ప్రజా కవి,ప్రజా గాయకుడు గద్దర్ అని జిల్లా పౌర సంబంధాల అధికారి పి.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను తెలంగాణ చౌరస్తా, రెడ్ క్రాస్ కార్యాలయం వద్ద జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి పి.శ్రీనివాస్, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా నాయక్, రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ లు జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులతో కలిసి గద్దర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల ఆట పాటలతో గద్దర్ స్వయంగా పాడిన పాటలు, ఆయనపై కళాకారులు రచించిన పాటలు పాడుతూ ప్రజల్లో గద్దర్ జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు అశోకచారి, విజయ్ కాంత్, జయ ప్రకాష్, ఉదయ్, ఫ్రాంక్లిన్, సంతోషమ్మ, పద్మ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డిపిఆర్ఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు, కళాకారులు

## నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసిన పేట ఎమ్మెల్యే

**నారాయణపేటటౌన్,జనవరి31 ప్రభాతవార్త:**నారాయణపేట నియోజకవర్గం సమస్యలపై పేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి,మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డిలు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తన నివాసంలో కలిసిన పేట నియోజకవర్గంలోని సమస్యల గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ముఖ్యంగా నారాయణపేట. కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా కొన్నిమార్పులు చేర్పులు చేయడంవలన పేట రైతులకు అదనంగా వేల ఎకరాలకు సాగునీరందుతుందని ముఖ్యమంత్రిని కోరగా సానుకూలంగా స్పందించారు.అలాగే నియోజకవర్గంలోని ధన్వాడ మండలంలోని డిగ్రీ కళాశాలలకు నూతన భవనం, కోయిలకొండ మండలంలో డిగ్రీ కళాశాల, మరికల్ మండలంలో ఇంటర్మీడియట్ కళాశాల, ధన్వాడకి డబుల్‌లేన్ రోడ్డు మొదలగువాటి గురించి చర్చించడం జరిగింది. అదేవిధంగా నియోజకవర్గంలో 3 కొత్త మండలాలు, నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు గురించి చర్చించారు. సానుకూలంగా స్పందించిన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నారాయణపేట నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## ఎంపీటీసీ స్థానాలపై అఖిలపక్ష సమావేశం

### తగ్గిన మూడు స్థానాలు, పెరిగిన ఒక స్థానం

**చిన్న చింతకుంట, జనవరి 31 ప్రభాతవార్త :** మండలంలో ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి.గతంలో 22 గ్రామపంచాయతీ లకు గాను 13 ఎంపీటీసీ స్థానాలు ఉండగా సిసి కుంట మండలం నుంచి ముచ్చింతల, అప్పంపల్లి, దాసరిపల్లి, తిరుమలాపూర్ గ్రామాలు నూతనంగా ఏర్పడిన కౌకుంట్ల మండలంలో కలపడంతో మండలంలో 18 గ్రామ పంచాయతీలు మిగిలాయి. ముచ్చింతల (1), అప్పంపల్లి, దాసరపల్లి (1) తిరుమలాపూర్, గూడూరు(1) ఎంపిటిసి స్థానాలు ఉండగా గూడూరు మినహా మిగతా నాలుగు గ్రామాలు కౌకుంట్ల మండలంలో కలవడంతో మూడు ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. ఇక మిగిలిన 18 గ్రామపంచాయతీలలో 10 ఎంపిటిసిల స్థానాలు మిగిలాయి అమ్మాపూర్, కురుమూర్తి గ్రామాలను కలిపి ఒక ఎంపీటీసీ స్థానం ఉండగా ఈసారి కురుమూర్తి గ్రామానికి ఒక ఎంపీటీసీ స్థానాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా గూడూరు గ్రామాన్ని అమ్మాపూర్ గ్రామంలో కలిపి ఒక ఎంపీటీసీ స్థానాన్ని ఏర్పాటు చేయడంతో మండలంలో ఒక ఎంపిటిసి స్థానం పెరిగి 11 ఎంపీటీసీ స్థానాలు ఏర్పడ్డాయి.ఈసారి కొత్తగా కురుమూర్తి గ్రామానికి ఎంపిటిసి స్థానాని ఏర్పాటు చేశారు. ఈ ఎంపిటిసి స్థానాల ఏర్పాటుపై శుక్రవారం ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష నేతలతో సమావేశం నిర్వహించారు. 11 ఎంపీటీసీ స్థానాల ఏర్పాటుపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఎంపీడీవో అఖిలపక్ష నేతలను కోరారు. ఈ 11 ఎంపీటీసీ స్థానాలపై అఖిలపక్ష నేతలు ఎలాంటి అభ్యంతరాలు తెలపలేదని ఎంపీడీవో తెలిపారు. ఈసారి మూడు ఎంపిటిసి స్థానాలు తగ్గి ఒక ఎంపిటిసి స్థానం పెరిగిందని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నేతలు పాల్గొన్నారు.

### గురుకుల పాఠశాలల్లో సౌకర్యాలు, పౌష్టికాహార

# ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి

- పరిశుభ్రతమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలి
- ప్రత్యేక అధికారులు రాత్రి బస చేయాలి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



అధికారులకు సూచనలు, సలహాలు ఇస్తున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 31 ప్రభాతవార్త:** ప్రభుత్వ గురుకుల పాఠశాలలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ ఆశ్రమ పాఠశాలల ప్రత్యేక అధికారులతో క్షేత్రస్థాయిలో అమలవుతున్న కార్యక్రమాలపై అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయంలతో కలిసి నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డైట్ చార్జీల పెంపు క్షేత్రస్థాయిలో అమలవుతున్న విధానాన్ని ప్రత్యేక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, ఆరోగ్యం, పరిసరాలపై క్షుణ్ణంగా పరిశీలించి, నివేధికలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు. గురుకుల పాఠశాలలకు సరఫరా చేసే బియ్యం, కూరగాయలు, ఆకుకూరలు, నూనె వంటి వంట సరుకుల నాణ్యతను ప్రత్యేక అధికారులు పరీక్షించి, వాటి కాలపరిమితిని జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. కిచెన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వంట పాత్రలను శుభ్రంగా కడిగి వాడాలని, పాడైన గుడ్లు, కూరగాయలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదని కలెక్టర్ హెచ్చరించారు. గురుకుల పాఠశాలలోని స్టోర్ రూమ్లు, వంటశాలలు పూర్తిగా పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏటువంటి పొరపాట్లు జరగకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, విద్యార్థుల ఆరోగ్యం మరియు భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పెంచిన రేట్లకు అనుగుణంగా చార్ట్‌లను డైనింగ్ హాల్‌లో ప్రదర్శించాలని ఆదేశించారు. విద్యార్థులకు సరిపడే టాయ్‌లెట్లను అందుబాటులోకి తేవాలని, స్పెషల్ ఆఫీసర్లు వారానికి ఒకసారి తప్పనిసరిగా సందర్శించి, నెలకు ఒకసారి రాత్రి బస చేయాలని, విద్యార్థులతో మమేకమవుతూ, వారితో భోజనం చేసి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల విద్య నైపుణ్యాలను పరీక్షించి, సిలబస్ ఎంతవరకు పూర్తయిందో తెలుసుకొని, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి ప్రత్యేక అధికారి ఆశ్రమ పాఠశాలను దత్తత తీసుకుని, విద్యాసంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు నివేధికలను ఉన్నతాధికారులకు పంపాలని తెలిపారు. జిల్లాలోని ఏ హాస్టల్లోనూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు మరియు ఆశ్రమ పాఠశాలలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కృషి చేయాలని అధికారులకు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

### బండలాగుడు పోటీలతో

# పండగ వాతావరణం

- సాంప్రదాయ పోటీలు సంస్కృతికి చిహ్నాలు
- సీనియర్ కేటగిరి బండలాగుడు పోటీలను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు జనవరి 31 ప్రభాతవార్త :** పెబ్బేరు మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీల కార్యక్రమానికి శుక్రవారం ఆయన హాజరై సీనియర్ విభాగానికి సంబంధించిన పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బండలాగుడు పోటీలతో వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు పట్టణ ప్రాముఖ్యత నలుమూలల వ్యాప్తి చెందుతుందని ఈ పోటీలు నిర్వహించిన రైతు సంఘం నిర్వాహకులందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. పోటీలను ప్రారంభించిన ఆయన తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అంతర్రాష్ట్ర బండలాగు పోటీలలో పెబ్బేరు పట్టణానికి కూడా స్థానం ఉండేలా చూడాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సీనియర్ విభాగంలో గెలుపొందే విజేతలకు ఎమ్మెల్యే మొదటి బహుమతిగా 2,20,000 అందజేయాలని సూచిస్తూ నిర్వాహకులకు నగదును అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పసుపు పోషకులు, నిర్వాహకులు రైతు సంఘం నాయకులు మండల పరిధిలో గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



## హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

**అమరచింత మండల బిజెపి అధ్యక్షురాలు మంగ లావణ్య**

**అమరచింత జనవరి 31 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు అనేక వాగ్దానాలు చేసిన అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అమరచింత మండల బిజెపి అధ్యక్షురాలు మంగ లావణ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించి




మున్సిపల్ కార్యాలయం ఎదుట బిజెపి ఆధ్వర్యంలో ధర్నా

ఆయా శాఖల అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షురాలు మంగ లావణ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు గడుస్తున్న ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా సర్వేల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆమె అన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో హారులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వడం లేదని ఆమె అన్నారు. అలాగే అమరచింత మున్సిపల్ కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు లో జరిగిన అవకతవకలపై అధికారులు విచారణ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి, మెరువ రాజు, క్యామ భాస్కర్, నరాల నారాయణ, మంగ ఆంజనేయులు, కురువ హరీష్, అనిల్, పారుపల్లి సురేష్, విజయ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అర్జున్ కుమార్, హనుమంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణ అభిమాన సంఘం సంబరాలు

**ఆత్మకూరు జనవరి 31 ప్రభాతవార్త :** ప్రముఖ చిత్రసీమ కథానాయకుడు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించడంతో శుక్రవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు.గడిచిన 50సంవత్సరాలుగా బాలకృష్ణ చిత్రసీమకు చేస్తున్న సేవలనుగుర్తించి కేంద్రప్రభుత్వం పద్మభూషణ్‌అవార్డు ప్రకటించడం గర్వించదగ్గ విషయమని ఉమ్మడిజిల్లాబాలకృష్ణ అభిమానసంఘం జిల్లాఅధ్యక్షుడు బాలప్ప,మఖ్తల్ నియోజకవర్గం ఎస్టిడి శ్రీనివాసులు తదితరులు సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో పేదలకు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎల్లవేళలా తమ ముందుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మేడిపల్లి బాలకృష్ణారెడ్డి ,నర్సింలు గౌడ్,ఖానాపూర్ చెన్నయ్య,విశ్వం,వడ్డే వెంకటన్న,జూరాల రవికుమార్ ,తిరుపతయ్య గౌడ్ తదితరులతో పాటుగా పలువురు అభిమాన సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధోభి ఘాట్ కాంపౌండ్‌కు నిధులు మంజూరు

**కొత్తకోట జనవరి 31 ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణకేంద్రంలో ఉన్న ధోభి ఘాట్ ఖాళీ స్థలానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సహకారంతో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ కింద 5లక్షలు మంజూరైనట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ తెలిపారు. అందుకు సంబందించిన ప్రొసీడింగ్స్‌ను రజకసంఘం సభ్యులకు అందజేశారు.ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం అన్నికులాల



నిధుల ప్రొసీడింగ్స్ అందజేస్తున్న నాయకులు

అభివృద్ధికి ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తుందని తెలిపారు. ధోభి ఘాట్ ప్రకారానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి సహకరించిన ఎమ్మెల్యేకు, స్థానిక నాయకులకు రజక సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సభ్యులు వెంకటేష్, రమేష్, బాలరాజు, లక్ష్మయ్య బాబాయ్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు కృష్ణారెడ్డి, బోయోజ్, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు, సంద వెంకటేష్, బాలరాజు యాదవ్, పెంటయ్య యాదవ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి దంపతులకు ఘనంగా సన్మానం

**మున్సిపల్ మాజీ చైర్మన్ దంపతులు బి.యస్.కళావతి,కేశవ్**

**గద్వాల జనవరి 31 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలోని మున్సిపాలిటీ మేనేజర్ పనిచేసిన జి.శోభారాణి ఎల్లారెడ్డి దంపతులను శుక్రవారం ఉద్యోగ విరమణ సన్మానం మహోత్సవం సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ దంపతులు బి.యస్.కళావతి కేశవ్‌లు వారి స్వగృహం నందు ఎల్లారెడ్డి దంపతులకు శాలువా కప్పి వినాయకుని చిత్రపటాన్ని బహుకరించి, పూలమాలతో ఘనంగా సత్కరించారు. వారి దంపతులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి దంపతుల శేష జీవితం నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో అనునిత్యం ఆనందమయంగా సాగాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని కోరుకుంటూ, వారికీ ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గద్వాల టౌన్ అధ్యక్షులు ఇషాక్, మాజీ కౌన్సిలర్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.కోటేష్, ఎల్లప్ప టీటీడీసీ నర్సింహులు, భాస్కర్ యాదవ్, రంజిత్, జనార్దన్ రెడ్డి రాంచందర్, మధు, ఉద్యోగ విరమణ సన్ ఘనంగా సత్కరించారు.

## మోహన్ మోటార్స్ హీరో షోరూంలో నూతన వాహనాన్ని లాంచింగ్ :డీఎస్పీ వెంకటేశ్వర్లు

**కల్వకుర్తి, జనవరి 31 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని మోహన్ మోటార్స్ హీరో షోరూం వారి కంపెనీకి సంబంధించిన డెస్టిని 125 సిసి నూతన మోడల్ బైక్ ను డీఎస్పీ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై లాంచింగ్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నూతన మోడల్ చాలా బాగుంది, పిచర్స్ కూడా చాలా బాగున్నాయి, వాహనం ధర కూడా సామాన్యులకు అందుబాటులో ఉన్నాయి, అలాగే ప్రతి కొనుగోలుదారునికి తప్పనిసరిగా హెల్మెట్ అందిస్తూ, వారికి రోడ్డు నిబంధనలు, సిగ్నల్స్‌ను ఎలా పాటించాలో



నూతన వాహనాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

సూచిస్తూ వాహనాలను డెలివరీ చేయాల్సిందిగా షోరూమ్ వారికి సూచన చేశారు. ప్రతి కస్టమర్ కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వారు నడుపుతున్న వాహనానికి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు.ఈకార్యక్రమంలో సిఐ నాగార్జున,ఎస్ఐ మాధవరెడ్డి,హీరోషోరూమ్ యాజమాన్యం ధన్నోజు నరేష్ చారి, బాలరాజ్ షోరూం, స్థానిక మెకానికులు, కస్టమర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి : కలెక్టర్ సిక్తా పట్నాయక్

**మద్దూర్ ,జనవరి 31 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం మద్దూరు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ విభాగంలో ఆస్పత్రికి వచ్చే ఔట్ పేషంట్ ల వివరాలు తెలుసుకున్నారు.ఆస్పత్రిలో విధులు నిర్వహించే డాక్టర్లు, స్టాఫ్ నర్స్‌లు, ఏఎన్ఎంలు ఎంతమంది ఉన్నారని, వారు ఎన్ని రోజులు ? ఏ ఏ సమయాలలో విధులు నిర్వహిస్తున్నారని సమన్వయకర్త డా. పావనిని అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఏడుమంది వైద్యులు 8 గంటల చొప్పున మూడు షిఫ్టులుగా విధులు నిర్వహిస్తున్నట్లు పావని తెలిపారు. తర్వాత ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించి ఎందుకు ఆపరేషన్ థియేటర్‌ను ఉపయోగించడం లేదని ప్రశ్నించారు. కోట్ల నిధులతో చక్కటి రెండస్తుల భవనం లో కొనసాగుతున్న ఆసుపత్రిలో థియేటర్‌ను ఎందుకు ఉపయోగించుకోవడం లేదని, వెంటనే ఆపరేషన్ థియేటర్ ను వినియోగంలోకి తెచ్చి ఇక్కడే ఆపరేషన్లు చేయాలని ఆదేశించారు. థియేటర్ ముందు భాగంలో నిల్వ ఉంచిన మందులను వేరే గదిలోకి మార్చి థియేటర్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ఆస్పత్రిలోని మేల్, ఫిమేల్, చిన్న పిల్లల వార్డులకు వెళ్లి రోగులతో ఆప్యాయంగా మాట్లాడారు. వైద్య



ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

సేవలు ఎలా అందుతున్నాయని, డాక్టర్లు వస్తున్నారా అని రోగులతో ఆరా తీశారు. డాక్టర్లు మంచిగా చూస్తున్నారని రోగులు, వారి బంధువులు కలెక్టర్ కు తెలిపారు. రోగుల మంచాలపై బెడ్ సీట్లు వేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. మంచాలపై తప్పనిసరిగా బెడ్ సీట్లు వేయాలని ఆదేశించారు. వేసిన బెడ్ సీట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. తర్వాత కలెక్టర్ ఆసుపత్రి ల్యాబ్ కు వెళ్లి ఏఏ రక్త పరీక్షలు చేస్తారని ప్రశ్నించారు. రిజిస్టర్‌ను పరిశీలించి సీడీఎస్ పరీక్ష చేయడానికి మహబూబ్‌నగర్



ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్

కు ఎందుకు రిఫర్ చేస్తారని, ఇక్కడే చేయవచ్చు కదా ? లేదా నారాయణపేటకు పంపించవచ్చు కదా అన్నారు. ఇంకోసారి సీడీఎస్ పరీక్షకు మహబూబ్‌నగర్ ఆస్పత్రికి రెఫర్ చేయవద్దని అక్కడి సిబ్బందిని ఆదేశించారు. అన్ని వసతి, సౌకర్యాలు కలిగిన ఆసుపత్రిలో ఏడుగురు వైద్యులు ఉండి, ఇక్కడికి వచ్చే రోగులను నారాయణ పేట, మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రులకు రెఫర్ చేయడం సరికాదన్నారు. ఇంకోసారి రెఫర్ అనే మాట వినపడకూడదని ఆదేశించారు.

## మత్తుకు యువత బానిసలు కారాదు : జిల్లా అదనపు కలెక్టర్

**గద్వాల జనవరి 31 ప్రభాతవార్త :** యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా,చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లాఅదనపుకలెక్టర్ రెవెన్యూ,లక్ష్మి నారాయణ అన్నారు.శుక్రవారం ఐడిఓసిలోని తమ ఛాంబర్‌లో మాదక ద్రవ్యాల నిర్మూలన నార్కోటెక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,యువత మత్తుపదార్థాలకు లోనవ్వకుండా దూరంగా ఉండాలని ఆదిశగా అనుబంధశాఖల అధికారులు అవగాహన కల్పించాలన్నారు. గంజాయి సాగు చేస్తే శిక్షకు గురవుతారని రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ అమ్మేవారి గురించి పౌరులు తమ బాధ్యతగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా మీదుగా వెళుతున్న బస్సులను, ఇతర వాహనాలను తనిఖీ చేయాలని, సరిహద్దు



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ

ప్రాంతాలలో గట్టి నిఘా వేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై జిల్లాలో పాఠశాలు, కళాశాలల్లో, గ్రామాల్లో వివిధ రకాల ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు జీవితంలో స్థిర పడాల్సిన సమయంలో దురలవాట్లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, రాబోయే భవిష్యత్తును బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.డి. ఓ శ్రీనివాస రావు, డీ.డబ్ల్యు.ఓ సునంద, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, వైద్య శాఖ అధికారి సంధ్య కిరణ్, సి.ఐ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## భయం వీడితే విజయం మీదే : అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తిటౌన్ జనవరి31 ప్రభాతవార్త:** భయం వీడితే విజయం మీది అవుతుందని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు అంటే భయపడవద్దని భయంవిడితే విజయం మీదే అవుతుందని అ



శిక్షణ ప్రేరణ తరగతులలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

న్నారు. ప్రతివిద్యార్థి నిరంతరం సాధనచేయడంవల్ల సబ్జెక్టుపై అవగాహన పెరిగి పరీక్షలు అంటే భయం ఉండదని తెలిపారు.మీకు ఏదైనా సబ్జెక్టులో తక్కువ మార్కులు వచ్చినట్టయితే దానిపై ఎక్కువ అవగాహన పెంచుకోవడం వలన ఆ సబ్జెక్టు మీకు ఈజీగా మారుతుందని అన్నారు.మార్చిలోనెలలో ఉన్నాయి ఎగ్జామ్స్ అని నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం సాధనచేయాలి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వసతిగృహాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల సంక్షేమం కోసం ఇటీవల భారీగా మేస్, కాస్మోస్టిక్ చార్జీలు భారీగా పెంచిందని ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకొని మీరు మరింత ఉన్నత చదువులు చదవాలని కోరారు. మీరు మంచి మార్కుతో పాస్ అయితే మన రాష్ట్ర ప్రభుత్వానికి మీరు ఉంటున్న వసతి గృహానికి మీకు మంచి పేరు వస్తుందని తెలిపారు. అనంతరం నిష్ణార్థులైన ఉపాధ్యాయుల చేత సబ్జెక్టులవారిగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో జిల్లా బీసీ, గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఏం, మల్లికార్జున్, టీచర్లు వసతి గృహ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలని డిమాండ్ చేస్తూ ధర్నా**

నారాయణపేట టౌన్, జనవరి 31 ప్రభాతవార్త : ప్రభుత్వ ఆస్పత్రుల్లో లో మోలిక సదుపాయాలు కల్పించాలని అన్ని రకాల వ్యాధులకు వైద్యం వెంటనే అందించాలని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని నిబంధనలు పాటించని ప్రైవేట్ హాస్పటల్ యాజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నారాయణపేట జిల్లా వైద్యాధికారి కార్యాలయం డిఎంహెచ్ఓ ముందు ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిషుల యువజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ప్రభుత్వాసుల పట్ల పరిస్థితులు మాత్రం మారడం లేదన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు లేవని అన్ని రకాల వ్యాధులకు




వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

డాక్టర్లు నియమించడం లేదన్నారు. ఇతర ప్రాంతాలలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని మండల కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని గ్రామాలలో, పట్టణాలలో హెల్త్ క్యాంపు నిర్వహించాలని అన్ని రకాల టెస్టులు చేసి వాళ్లకు మందులు ఇచ్చే విధంగా ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు యాదగిరి, పివైఎల్ జిల్లా కోశాధికారి రాము, సహాయ కార్యదర్శి అంజప్ప, సభ్యులు ఎల్లప్ప బాలు, మల్లేష్, శ్రీకాంత్, శ్రీను, ఇస్మాయిల్, హన్మంతు, పిఓడబ్ల్యు జిల్లా కోశాధికారి మహాదేవి, జిల్లా కమిటీ సభ్యులు సునీత, లక్ష్మి, అరుణ, రాధమ్మ, పద్మ, గజలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అమరచింత మున్సిపల్ నూతన కమిషనర్‌గా రవిబాబు

**అమరచింత జనవరి 31 ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం.రవిబాబు శుక్రవారం అమరచింత మున్సిపల్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అలాగే అమరచింత మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న రూరల్ నజీబ్ మహబూబ్‌నగర్ జిల్లా



భూత్పూర్ మున్సిపాలిటీ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ ఎం.రవిబాబు మాట్లాడుతూ, అమరచింత మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

## శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి విరాళం

**కొత్తకోట జనవరి 31 ప్రభాతవార్త :** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముంత బాలరాజ్ యాదవ్ దంపతులు శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట కొరకు 60,116 రూపాయలు విరాళంగా అందజేశారు. అత్యంత సుందరంగా ముస్తాబవుతున్న ఆలయానికి నా వంతు సహకారం అందించడాని ధన్యతగా భావించి సాయం చేస్తున్నాని బాలరాజు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా విరాళంగా అందించిన దంపతులను శాలువాతో సత్కరించి వేడుకల్లో పాల్గొనాలని కోరారు. అలాగే మహిమాన్వితమైన గొప్ప కుటుంబానికి శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని శ్రీ కృష్ణ ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తిమ్మన్న యాదవ్, బాలకొండయ్య, సత్యం యాదవ్, హన్మంత్ యాదవ్, తిమ్మన్న యాదవ్, కృష్ణయ్య యాదవ్, రాములు యాదవ్, శివన్న, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల విద్యాధికారి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ

**బిజినేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:** కారుకొండ ప్రాథమికోన్నత పాఠశాల శుక్రవారం మండల విద్యాధికారి రఘునందన్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సంబంధించిన మధ్యాహ్న భోజనం, విద్యార్థుల రిజిస్టర్లు, ఉపాధ్యాయుల రిజిస్టర్ తదితర రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు సంబంధించిన అపార్ ఐడి నెంబర్లను విద్యార్థులందరికీ జనరేట్ చేయవలసిందిగా ప్రధానోపాధ్యాయులు రామకృష్ణకు సూచించారు. తరగతి వారిగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి విద్యా ప్రమాణాలను పెంచాలన్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఉన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం వినియోగించుకోవాలి : మండల తహశీల్దార్

**అమరచింత జనవరి 31 ప్రభాతవార్త :** అమరచింత మండల కేంద్రంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కందూరు రామిరెడ్డి కంటి ఆసుపత్రి లయన్స్ వారి సహకారంతో ఫిబ్రవరి 4న అమరచింత మురళీధర్ రెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని మండల తహశీల్దార్ రవికుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు కలాం పాషా తెలిపారు. శుక్రవారం అమరచింత అమరచింత మండల తహశీల్దార్ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి 50 ఏళ్ళు ఉన్నవారికి కంటి శుక్లాలు గుర్తించి వారికి ఉచితంగా ఆపరేషన్ ఉంటుందని వారు తెలిపారు. శిబిరానికి హాజరయ్యే వారు ఆధార్ కార్డు తో పాటు ఓటర్ ఐడి కి సంబంధించిన తీసుకురావాలని వారు కోరారు.

## పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: ఎమ్మార్వో

**కృష్ణ, జనవరి 31 ప్రభాతవార్త :** మనకు రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన ఉండాలని తహసిల్దార్ బి.వెంకటేష్ అన్నారు. కృష్ణ మండల పరిధిలోని హిందూపూర్ గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్స



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకున్నప్పుడే ప్రశ్నించడం నేర్చుకుంటారని, అప్పుడే కుల,మత విభేదాలు లేకుండా ఐకమత్య భావంతో మెలుగుతామని అన్నారు. అలాగే రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులకు ఎలాంటి భంగం కలిగించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.అమర్నాథ్ రెడ్డి, ఎస్సై సురేందర్ బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధన కొరకు గళమెత్తిన ప్రజా యుద్ధ నౌక గద్దర్

**వనపర్తి టౌన్ జనవరి 31 ప్రభాతవార్త :** సామాజిక అసమానతలు, తెలంగాణ సాధన కొరకు గళమెత్తిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ గొప్ప కళాకారుడని జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సీతారాం అన్నారు. శుక్రవారం ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందు సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా సాంస్కృతిక కళాకారులు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి గద్దర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా సాంస్కృతిక కళాకారుల ఆట పాటలతో ఉదయం నుండి గద్దర్ స్వయంగా పాడిన పాటలు, ఆయనపై కళాకారులు రచించిన పాటలు పాడుతూ ప్రజల్లో గద్దర్ యొక్క జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. ప్రజా సంఘాల నాయకులు సతీష్, గంధం నాగరాజ్, చీర్ల చందర్, జిల్లా సాంస్కృతిక శాఖ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



గద్దర్ జయంతి వేడుకలలో మాట్లాడుతున్న జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సీతారాం



గద్దర్ జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న డిపిఆర్ఓ మొహమ్మద్ ఆరీఫుద్దీన్



గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

### ఆత్మకూరులో గద్దర్ జయంతి వేడుకలు

**ఆత్మకూరు జనవరి 31 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ 77వ జయంతి వేడుకలను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని గాంధీ చౌరస్తాలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయరాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కళాకారులకు అందించాల్సిన పద్మావిభూషణ్ అవార్డులను ఏకపక్షంగా ప్రకటించడం విడ్డూరమని ప్రజాపోరాటాల ధ్యేయంగా తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు కేటాయించకపోవడం పక్షపాత ధోరణి అని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండి ఒక వర్గాన్ని కించపరిచే విధంగా గద్దర్ కు అవార్డులు ఇవ్వబోమంటూ ప్రకటించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. నరేంద్ర మోడీ తక్షణమే కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను క్యాబినెట్ నుండి బస్సు స్టాప్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గద్దర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువత ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఐనాయకులు రాబర్ట్ నరసింహ శెట్టి , లక్ష్మినారాయణ శెట్టి, భరత్ ,లక్ష్మణ్, వెంకటన్న తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమంలో గద్దర్ కీలక పాత్ర పోషించారు

**జిల్లా సమాచార శాఖాధికారి మొహమ్మద్ ఆరీఫుద్దీన్**

**గద్వాల జనవరి 31 ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి గళమెత్తిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ ప్రపంచం మొత్తం గర్వించదగ్గ కళాకారుడని జిల్లా పౌర సంబంధాల అధికారి మొహమ్మద్ అరీఫుద్దీన్ అన్నారు. శుక్రవారం ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను వైయస్ఆర్ చౌరస్తా వద్ద రాష్ట్ర సంస్కృతిక శాఖ ఆధ్వర్యములో జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, గద్దర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల ఆట పాటలతో గద్దర్ స్వయంగా పాడిన పాటలు, ఆయన పై కళాకారులు రచించిన పాటలు పాడుతూ ప్రజల్లో గద్దర్ యొక్క జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు రేలారే ప్రసాద్, రమాదేవి, స్వామి, కేశవులు, కృష్ణ, హజరత్, రాహుల్, భూపతి, కవిత, ప్రజా సంఘాల నాయకులు, అఖిల పక్ష కమిటీ నేతలు, ప్రజానాట్యమండలి, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

**వెల్దండ, జనవరి 31 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పీడిత ప్రజల కోసం చేసిన పోరాటాన్ని, ఆయన చేసిన ఉద్యమాన్ని, ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గద్దర్ అభిమానులు జంగిలి నిరంజన్, జంగిలి యాదగిరి, రాములు, తిరుపతి, సుదర్శన్, ఆనంద్, సుధాకర్, ప్రవీణ్ ప్రశాంత్, జగదీష్, రంగయ్య, కృష్ణయ్య, పవన్ మరియు గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు కేశమళ్ల బిక్షపతి, జక్క గోపాల్, కోటేగారి శేఖర్, భోజయ్య, రజితక్క, వెంకటయ్య, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ పరీక్షల వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగం

**నారాయణపేట టౌన్, జనవరి 31 ప్రభాతవార్త:** ఆన్లైన్ పరీక్షల వల్ల ఫలితాలు వెంబడే ఉంటాయని మండల విద్యాశాఖ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల స్థాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరగిద్ద ఆన్లైన్ పద్ధతిలో ఫిజికల్ సైన్స్ మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తము 8 పాఠశాలల నుండి 24 మంది విద్యార్థులు ఆన్లైన్ పద్ధతిలో పరీక్షకు హాజరైనారు. మండల విద్యాధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు రాబోవు రోజులలో ఆన్లైన్ పద్ధతిలో మాత్రమే పరీక్ష ఉంటుందన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన తర్వాత ప్రతి విద్యార్థి ఆన్లైన్‌లో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆన్లైన్ పద్ధతిలో పరీక్షలు నిర్వహించడం వల్లవిద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందన్నారు. జిల్లాస్థాయిలో దామరగిద్ద మండలంలోని విద్యార్థులు రాణించి మండలానికి పేరు తేవాలని తెలియ జేశారు. జిల్లా స్థాయికి ఎంపికైనటువంటి విద్యార్థులలోటి. నిశాంత్,టి.సువర్ణ కేజీబీవీ జి.మహేష్ యాదవ్ ఉన్నారు.మండల స్థాయి పోటీలను తిప్పన,శ్రీనివాస్ రెడ్డి,హరిగోవింద్ సక్సేనా వివిధ పాఠశాలభౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు నిర్వహించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## బిసి వసతి గృహాలకు వస్తువుల సరఫరాకు టెండర్ ఆహ్వానం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 31 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వసతి గృహాలు (28) బీసీ ప్రీమెట్రిక్ మరియు పోస్ట్ మెట్రిక్ వసతి గృహములకు అవసరమైన 26 రకముల వంటపాత్రలు మరియు ఇతర సామాగ్రిని వసతి గృహములకు సరఫరా చేయుటకు ప్రభుత్వము నుండి గుర్తింపు పొంది ట్రేడ్ లైసెన్స్ కలిగిన ఆసక్తి గల వ్యాపారస్తుల నుండి సీల్డు టెండర్ కోరనైనదని నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి.అమరేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహాలకు 26 రకముల వంటపాత్రలు మరియు ఇతర సామాగ్రిని వసతి గృహములకు సరఫరా చేయుటకు ఆసక్తి గల వారు టెండర్ ప్రాసెసింగ్ ఫీజు క్రింద రూ.20,000లు, జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారి నాగర్‌కర్నూల్ వారి పేరు మీద డి.డి.రూపములో చెల్లించవలెను. టెండర్ షెడ్యూల్ ఫారమును జిల్లా వెనుకబడిన తరగతులఅభివృధి అధికారి, కార్యాలయము, నాగర్ కర్నూల్ జిల్లాలో ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఉదయం 11.00 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు వరకు పొందవచ్చునన్నారు. పూర్తి చేసిన టెండర్ ఫారమును చివరి తేది.07/02/2025 సాయంత్రం 4.00 గంటలలోగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృధి అధికారి, కార్యాలయము, నాగర్‌కర్నూల్ జిల్లాలో ఏర్పాటు చేసిన సిల్డ్ బాక్స్‌లో వేయగలరు. అట్టి టెండర్‌ను అదనపు కలెక్టర్, (రెవెన్యూ)/ చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, నాగర్ కర్నూల్ గారి కార్యాలయము యందు తేది:10/02/2025 మధ్యాహ్నం 3.00 గంటలకు తెరువబడును. గడువు తరువాత వచ్చిన టెండర్ ఫారములు స్వీకరించబడవని అదనపు కలెక్టర్ పి.అమరేందర్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులకు సన్మానం

**అమరచింత జనవరి 31 ప్రభాతవార్త :** అమరచింత మున్సిపల్ చైర్పర్సన్, మంగమ్మ నాగభూషణం గౌడ్ గత ఐదేళ్లుగా ప్రజలకు సేవలు అందించి పదవి విరమణ పొందిన సందర్భంగా శుక్రవారం హైదరాబాదులోని ప్రగతి భవన్‌లో అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ దంపతులను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధికి గత ఐదేళ్లుగా అహర్నిశలు కృషి చేశారని ఈ సందర్భంగా వారిని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు.

## మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రివర్గంలో చోటు కల్పించాలి

**ఇటిక్యాల, జనవరి 31 ప్రభాతవార్త :** నడిగడ్డలోని అల్లంపూరు, గద్వాల నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని బలోపేతం చేస్తున్న ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కు త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించి నడిగడ్డ అభివృద్ధికి ప్రభుత్వం చొరవ చూపాలని అందుకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు ఆలోచించి న్యాయం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగుల రవి,శ్యామ్ సుందర్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కృష్ణ తుంగభద్ర నదుల మధ్య ఉన్న అల్లంపూర్, గద్వాల నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి లేకున్నా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అలాగే కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటూ ఆదుకున్నారని అన్నారు. గత ఎన్నికల్లో నడిగడ్డలో వ్యక్తుల ప్రభావం వల్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవలేకపోయారని అల్లంపూర్ నియోజకవర్గంలో కూడా సంపత్ కుమార్ అనివార్య కారణాల వల్ల ఓడిపోయారని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీగెలిచి అధికారంలోకి వచ్చిన నడిగడ్డలో కాంగ్రెస్ పార్టీ గెలవ లేకపోయిందని ఇక్కడ బలమైన వ్యక్తుల ప్రభావం వల్ల సంపత్ కుమార్‌కు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గ్రహించాలని పార్టీ కోసం కష్టపడిన సంపత్ కుమార్‌ను పార్టీ గుర్తించి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి పార్టీ కార్యకర్తలకు నమ్మకం కలిగించాలని వారు కాంగ్రెస్ పార్టీని కోరారు.

## 45 మంది బాల కార్మికులకు విముక్తి

■ బాలల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ■ ఏఎస్పి రాములు వెల్లడి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 31 ప్రభాతవార్త;** ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమం ద్వారా జిల్లాలో 45 మంది బాలకార్మికులను రెస్క్యూ చేయడం జరిగిందని నోడల్ అధికారి అదనపు ఎస్పీ రాములు తెలిపారు. జనవరి నెలలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమం ద్వారా జిల్లాలో 45 (37 బాయ్స్ +8 గర్ల్స్) మంది బాలకార్మికులను రెస్క్యూ చేయడం జరిగిందని జిల్లా నోడల్ అధికారి, అదనపు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా వివరాలు వెల్లడిస్తూ ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమాల ద్వారా బాలకార్మికులుగా పనిచేస్తున్న చిన్నారులు అక్రమ రవాణాకు గురవుతున్న చిన్నారులను గుర్తించి వారిని రక్షించి పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా లేబర్, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్,ఎన్‌జిఓస్ పోలీస్ అధికారులతో కలపి టీం ఏర్పాటు చేసి జిల్లాలోని వివిధ గ్రామాలలో పర్యటిస్తూ 45 మంది బాల కార్మికులను రిస్క్ చేయడం గొప్ప విషయమని తెలియజేశారు.సంతోషంగా చదువుకుంటూఆటపాటలతో సాగాల్సిన చిన్నారుల బాల్యాన్ని చిదిమేస్తున్న బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రిస్క్ చేసిన బాలలయొక్క పునరావాసం మరియు విద్యను కల్పించేలా వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆపరేషన్ స్మైల్ 11 నోడల్ అధికారి అయిన అదనపు ఎస్పీ రాములుని, ఎస్సై మురహరి, టీం సిబ్బంది యొక్క పనితీరును ఎస్పీ డి.జానకి అభినందించారు.

## బాలికల విద్యాభివృద్ధికి కృషి చేయండి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 31 ప్రభాతవార్త;** మహబూబ్‌నగర్‌లోని బాలికల విద్యాభివృద్ధి కోసం ఎన్టీఆర్‌మహిళా డిగ్రీ కళాశాలను, ఎంవిఎస్ డిగ్రీ కళాశాలను దత్తత తీసుకోవాలని దేశ్‌పాండే ఫౌండేషన్ సభ్యులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దేశ్‌పాండే ఫౌండేషన్ సభ్యులు ముఖ్యమంత్రిని జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సేవా కార్యక్రమాల విస్తృతిపైన చర్చించారు. ఈ సందర్భంగా దేశ్‌పాండే ఫౌండేషన్ వారిని ముఖ్యమంత్రి అభినందిస్తూ, రాష్ట్రంలో ఉన్న కస్తూర్బా బాలికల పాఠశాల నిర్వహణలో పాలుపంచుకుంటే సముచితంగా ఉంటుందన్నారు.సీఎం సూచనలను దేశ్‌పాండే ఫౌండేషన్‌వారు అంగీకరించారు.మహిళా విద్యాభివృద్ధి, సమగ్ర అధ్యయనం కోసం ఫిబ్రవరి 6 వతేది నుంచి 8 వ తేదీ వరకు కర్నాటక రాష్ట్రంలోని హుబ్లీలో జరగనున్న కాన్ఫరెన్స్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, దేశ్‌పాండే ఫౌండేషన్ వ్యవస్థాపకులు గురురాజ్ దేశ్‌పాండే, జయశ్రీ దేశ్‌పాండే, దేశ్‌పాండే స్టార్ టాప్స్ రాజురెడ్డి ప్రతినిధి జి. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దూరు మండల అధికారులతో కలెక్టర్ సమీక్ష

**రైతు భరోసా , ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులపై ఆరా తీసిన పేట జిల్లా కలెక్టర్**

**మద్దూర్, జనవరి 31 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మండలానికి చెందిన అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష జరిపారు. ఈ సమీక్షలో ప్రధానంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ పథకాలపై గ్రామాల వారీగా అర్హుల జాబితా వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా జాబితాలపై కూలంకషంగా చర్చించారు. ఆయా పథకాలకు అర్హులజాబితాను ఏ ప్రాతిపదికన తయారు చేశారని సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రశ్నించా రు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోనే మద్దూరు మండలం ఉందని అధికారులు గుర్తుపెట్టుకుని పనిచేయాలని, ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగిన శాఖా పరమైన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. సమీక్షా సమావేశం ఉంటుందని ముందుగానే సమాచారం ఇచ్చినా కూడా ఎందుకు అన్ని వివరాలతో సమావేశానికి రాలేదని ఇద్దరు ముగ్గురు అధికారులను ఆమె నిలదీశారు. గత నెల జనవరి 26న మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో నాలుగు పథకాల కు సంబంధించి ఎంత మందికి మంజూరీ పత్రాలను అందజేశారని అడిగారు. అలాగే మండల మొత్తంగా ఆయా పథకాలకు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారని?ఎన్ని బృందాలు సర్వే చేశాయని? వారిలో ఎంతమందిని అర్హులుగా నిర్ధారించారని అడిగి తెలుసుకున్నారు. ఆత్మీయ భరోసా పథకం కింద మండలంలో మొత్తం డిస్పోజ్ చేయాలన్నారు. అభ్యంతరాలు ఎన్ని వచ్చాయన్నారు. అన్నింటినీ తిరస్కరించవద్దని చెప్పారు. డిఆర్డిఓ సైతం అధికారులతో సమీక్ష జరిపి మార్గ నిర్దేశం చేయాలన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం అమలవుతుందా లేదా అని ఎంఈఓ ను ప్రశ్నించారు. ఖచ్చితంగా మెను ఫాలో కావాలన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగిన కలెక్టర్‌కు మండలంలోని పల్లెర్ల, నందిపాడు పాఠశాలల్లో పాత బియ్యం ఉన్నాయని, ఇటీవలే ఆ బియ్యాన్ని మార్పించి, కొత్త బియ్యాన్ని తెప్పించడం జరిగిందనీ ఎంఈఓ కలెక్టర్ కు వివరించారు. వంట ఏజెన్సీ, నూనె, ఇతర నిత్యావసర సరుకులను అధికారులకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ నెలలో ఎవరెవరు ఎన్ని పాఠశాలలను విజిట్ చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో క్షేత్రస్థాయిలో పరిశీలించి రిమార్క్స్‌తో పాటు ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని కలెక్టర్



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

కోరారు. కొన్ని పాఠశాలలలో ఉపాధ్యాయులు ఇంటి నుంచి కూరగాయలు తెచ్చుకుంటున్నారని అధికారులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మండలంలో తమకు కేటాయించిన పాఠశాలలన్నింటికి వెళ్లి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రెగ్యులర్‌గా అదే విధంగా పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్త మున్సిపాలిటీగా ఏర్పడిన మద్దూరులో పక్కనే ఉన్న చాపన్ చెరువు తండా, ఎర్రగుట్ట తండా, భీంపూర్ నాగంపల్లి గ్రామాలను విలీనం చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మద్దూరు రోడ్డు విస్తరణ పనులు ఎంత వరకు వచ్చాయని, పనులను వేగంగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. కొత్త మున్సిపాలిటీకి ఎంత మంది అధికారులను నియమించారని కలెక్టర్ ప్రశ్నించగా నారాయణపేట మున్సిపాలిటీకి చెందిన ఇంజినీర్, టీపీఓ, అకౌంటెంట్‌ను మద్దూరు మున్సిపాలిటీకి ఇంఛార్జీలుగా ప్రభుత్వం నియమించినట్లు ఇంఛార్జి కమిషనర్ నాగరాజు తెలిపారు. మద్దూరు మున్సిపాలిటీ జనాభా వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ నాలుగు గ్రామాలు విలీనం అయితే మద్దూరు మున్సిపాలిటీ జనాభా 20 వేలు దాటుతుందని తెలిపారు. ఈ మున్సిపాలిటీలో అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అధికారులంతా సమన్వయంతో అర్హులందరికీ అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా సివిల్ సప్లై అధికారి సుదర్శన్, తహసిల్దార్లు మహేష్‌గౌడ్,జయరాం,ఎంపీడీఓలు నరసింహారెడ్డి, కృష్ణా రావు, ఎంఈఓ బాలకిష్టప్ప,ఎంపీఓ రామన్న,ఇరిగేషన్ ఏఈ మమత,వ్యవసాయశాఖ ఏఓ, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటించాలి

**మద్యం సేవించి వాహనాలు నడపరాదు : మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 31 ప్రభాతవార్త:** 36వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు సందర్భాన్ని పురస్కరించుకుని, ట్రాన్స్‌పోర్ట్ డిప్యూటీ కమిషనర్ కిషన్ అధ్యక్షతన పాలమూరు యూనివర్సిటీలో ట్రాఫిక్ భద్రతపై అవగాహన పెంపొందించేందుకు రవాణా శాఖ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జి.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ఎంతటి ప్రాముఖ్యత కలిగి ఉందో వివరించారు. విద్యార్థులు,యువత రోడ్డు ప్రమాదాల నివారణలో కీలక పాత్ర పోషించగలరని ఆయన తెలిపారు. విశిష్ట అతిథిగా ఎస్పీ జానకి హాజరై, ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాద నివారణ చర్యల గురించి వివరంగా మాట్లాడారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రాణాలు రక్షించుకోవచ్చన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు. యువత రోడ్డు భద్రత గురించి ప్రత్యేకశ్రద్ధ వహించి, ఇతరులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్ విభాగం ఏర్పాటు చేసిన ప్రచార ర్యాలీలో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ట్రాఫిక్ నియమాలు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలోఅదనపు ఎస్పీ రాములు,పియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ చెన్నప్ప, ట్రాఫిక్ డిఎస్పీ సుదర్శన్, ఎన్‌హెచ్ఎఐ ప్రాజెక్టు మేనేజర్ దీప, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, డిటిఓ రఘు కుమార్, ఎంవిఐ వాసుదేవ రావు, ఆర్‌టిఏ మెంబర్ ఎండి. సలీం, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్పీ, విసి, యూనివర్సిటీ, జిల్లా అధికారులు

## అసత్య పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

**వనపర్తి జిల్లా ఎస్పీరావుల గిరిధర్**

**వనపర్తి క్రైమ్ జనవరి31 ప్రభాతవార్త:** రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయ, రాజ్యాంగ స్ఫూర్తికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ చట్టాలకు, జాతీయ సమగ్రతకు, భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అసభ్యకర పదజాలంతో విద్వేషపూరిత పోస్టులు అయిన ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా పోస్టులు మార్ఫింగ్ చేసి అసత్యాలను వ్యాప్తి చేసే వారితో పాటు గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, కేసులను నమోదు చేయడంతో పాటు వేగవంతంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో ఏం చేసిన తమకేంకాదన్న దీమాతో సోషల్ మీడియాలో ఉద్దేశ్య పూరిత పోస్టులు పెడుతున్నారని అలాంటి వారిపై పోలీస్‌శాఖలో ప్రస్తుతం ఉన్నా సాంకేతిక ఆధారంగా ప్రత్యేక నిఘా వ్యవస్థ ఉంటుందని వారిని పట్టుకోవడం చాలా తేలికని ఎస్పీ తెలిపారు. మీడియాలో అవాస్తవమైన వార్తలు ప్రచారం కానీ , సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ ప్రజలను అనవసరంగా భయాందోళనలకు గురి చేసే వార్తలను ప్రచారం చేయటం కానీ మెసేజ్‌లు పోస్టులు, ఫోటో మార్ఫింగ్, నిరాదారమైన ఫెక్ వీడియోలు పంపటం చేసే వారిపైచట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లాఎస్పీ తెలిపారు.అలాగే అసభ్యకరమైన మెసేజ్‌లు కానీ ఒకరిని కించపరచె విధం గా, కుల మత రాజకీయ పరమైన మెసేజ్‌లు చేయటం వల్ల గొడవలకు ఆస్కారం ఉన్నట్లైతే అలాంటి మెసేజ్‌లు చేసేవ్యక్తుల పైన ఐటి యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు ఉంటాయని జిల్లాఎస్పీ హెచ్చరించారు.ఈ నేపథ్యంలో అసత్య, దుష్ప్రచా రాలను అవాస్తమైన సమాచారాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తే వారిపై చర్యలు తప్పవని ఏవరైనా ఉద్దేశ్యపూర్వకంగా ఇలాంటి మెసేజ్‌లు పెడితే వారిపైన బిఎన్ఎస్ చట్టం కేసులు కూడా నమోదు చేస్తామని అన్నారు. అలాగే ఎవరైనా అలాంటి ఇబ్బందులకు గురైతే వారు నేరుగా పోలీస్టేషన్ కి కానీ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి కానీ వచ్చి ఫిర్యాదు చేస్తే అట్టి వ్యక్తులపైన విచారణ జరిపిచట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం



పల్లకి సేవ నిర్వహిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 31 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శుక్రవారంఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమం దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఉదయం 5గంటల నుంచి సుప్రభాత సేవ, అభిషేకాలు, వాసవి మాత పారాయణం, పల్లకీ సేవ, సామూహిక కుంకుమార్చన,హోమం అగ్నిగుండప్రవేశం కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, భోజన ప్రసాదాలు అందించామని దేవాలయ చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వాసశేఖర్, మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, జిల్లా సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి గంప శ్రీనివాసులు,అదనపు కార్యదర్శిచిగుళ్ళపల్లి శ్రీధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుకృష్ణయ్య, శ్రీనివాసులు, వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్, ఆర్యవైశ్య సంఘం, అవోప, వాసవి క్లబ్ అనుబంధ సంఘాలు, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు మౌనిక,యువజన సంఘం అధ్యక్షుడు తరుణ్, సంఘాల నాయకులు, మహిళలు, ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యనందించాలి

**సమీక్షలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్**



సమీక్షలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

**మహబూబ్‌నగర్ బ్యూరో జనవరి31 ప్రభాతవార్త :** సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో ఎస్.సి., ఎస్.టి.,బి.సి.,మైనార్టీ సంక్షేమశాఖల అధికారులు, గురుకుల పాఠశాలల అర్‌సిఓలు, డిసిఓలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పెంచిన డైట్ చార్జీల కనుగుణంగా మెనూ అమలు చేయాలని అన్నారు. అన్ని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న కెమెరాలు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టళ్లు,గురుకుల పాఠశాలల్లో కిచెన్,వాష్ ఏరియా వేరువేరుగా ఉండాలని అన్నారు.వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో మురుగు నీరు నిలిచిపోకుండా పరిశుభ్రంగా పరిసరాలు ఉంచాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో అత్యవసర ముఖ్యమైన రిపేర్‌లు ఉంటే ప్రతిపాదనలు సోమవారం లోగా సమర్పించాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేసి 15 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. త్వరలో ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లతో జూమ్ మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఈఓ ప్రవీణ్ కుమార్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శంకరా చారి, గిరిజన అభివృద్ధి అధికారి చత్రు నాయక్,సాంఘిక సంక్షేమ శాఖ డి.డి.సుదర్శన్, ఆయా గురుకుల పాఠశాలల అర్‌సిఓలు, డిసిఓలు పాల్గొన్నారు.

## వర్షాకాలం నాటికి మొక్కలను సిద్ధం చేయాలి

**వెల్దండ, జనవరి31 ప్రభాతవార్త:** నర్సరీలో పెంచుతున్న మొక్కలను రానున్న వర్షాకాలం నాటికి సిద్ధం చేయాలని డీఆర్‌డీఓ ఓబులేష్ అన్నారు. మండలంలోని గుండాల,పోచమ్మగడ్డతండా, చెర్కూరు లోని నర్సరీలను పరిశీలించారు.ఈ సందర్భంగా డీఆర్‌డీఓఓబులేష్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృష్ట నర్సరీలోని పెంచు తున్న మొక్కలకు సరైన సమయంలో నీరు అందిం చి బ్రతికించాలని ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేసుకో వాలన్నారు. కార్యక్రమంలో ఈసీ దేవేందర్ తదితరులు ఉన్నారు.

## పెబ్బేరు నూతన పూర కమిషనర్‌గా అశోక్‌రెడ్డి

**పెబ్బేరు జనవరి 31 ప్రభాతవార్త:** పెబ్బేరు పురపాలక సంఘంలో నూతన మున్సిపల్ కమిషనర్‌గా నియమితులైన అశోక్ రెడ్డి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ని, అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసారు. కమిషనర్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ పెబ్బేర్ పట్టణాన్ని అన్నిరంగాల్లోఅభివృద్ధి చేయడానికి సహకరిస్తానని ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానని ఒక ప్రకటనలో తెలియజేశారు

## ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ నూతన సంఘం ఎన్నిక

**మహబూబ్‌నగర్ జనవరి 31 ప్రభాతవార్త:** ప్రొఫెషనల్ ఫోటో ,వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం మహబూబ్‌నగర్ జిల్లా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్‌గౌడ్ అభినందనలు తెలిపారు.అదేవిధంగా వారికి గుర్తింపు కార్డులను అందజేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, మాజీ వైస్ చైర్మన్ గణేష్, అధ్యక్షులు కుమ్మరి నర్సింహ,ప్రధాన కార్యదర్శి హరీష్ కుమార్, కరుణాకర్‌గౌడ్, లక్ష్మినారాయణ, మాధవరెడ్డి, హబీబ్ ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో ధ్వజారోహణం

**బిజినేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:** పాలెం శ్రీ వెంకటేశ్వరస్వామిబ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయంవేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య నిత్యారాధన హోమ బలిహరణం, ధ్వజారోహణం,గరుడ పొంగలి నివేదన సంతానార్థులకు గరుడ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రబంధ పారాయణం నివేదన తీర్థప్రసాద వితరణ, హోమం బలిహరణ బేరి పూజ దేవత ఆహ్వానం, హనుమత్ వాహన సేవవంటి కార్యక్రమాలు బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం కొనసాగాయి. కార్యక్రమాల్లో ఆలయ ఈవో సిహెచ్ రంగారావు, వంశ పారంపర్య ధర్మకర్త మనుసాని, విష్ణుమూర్తి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# జములమ్మ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగ నిర్వహించాలి

**గద్వాల జనవరి 31 ప్రభాతవార్త :** జములమ్మ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జములమ్మ బ్రహ్మోత్సవములపై సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 4 నుంచి 12 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవములు ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అందరూ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం దేవాలయానికి ఎక్కువ మంది వస్తారని దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రత ఏర్పాట్లు, భక్తులకు అవసరమైన సౌకర్యాలను పర్యవేక్షిస్తూ, ప్రోటోకాల్ ప్రకారంగా అన్ని ఏర్పాట్లు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూసుకోవాలని, ఆలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, క్యూలైన్ల ను సక్రమంగా నిర్వహించాలని ఈ.ఓ కు ఆదేశించారు. తహశీల్దార్ కు అన్ని శాఖల సమన్వయానికి వాట్స్‌యాప్ గ్రూప్ ఏర్పాటు చేసి సమర్థవంతమైన నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఆలయ పరిసరాల పరిశుభ్రత,



జమ్ములమ్మ బ్రహ్మోత్సవాలపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ సంతోష్

శానిటేషన్, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రత్యేక బస్ షెల్టర్ ఏర్పాటుకు ప్రజా ఆరోగ్య ఇంజనీర్ల సహాయంతో చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంపై దుకాణదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. జములమ్మ బ్రహ్మోత్సవములు నందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా,పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. ఎమర్జెన్సీ సేవలను అందుబాటులో ఉంచాలని, మెడికల్ క్యాంపులను ఉత్సవ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. గద్వాల్ నుండి ఎర్రవల్లి వరకు అదనపు ఆర్టీసీ బస్సులు నడపడంతో పాటు, ప్రత్యేక బస్ షెల్టర్ ఏర్పాటు చేసి, అక్కడ మాత్రమే డ్రైవర్లు బస్సులు పార్క్ చేయాలని, రోడ్లపై పార్కింగ్ చేయకుండా చూడాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారులపై ఉన్న వైన్ షాపుల కారణంగా ఏవైనా సంఘటనలు జరుగకుండా ఉండేందుకు డైవర్షన్ చేసి, అక్కడ బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, నీటి వద్ద ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు. ఫిబ్రవరి 4 నుంచి 12 వరకు జరిగే బ్రహ్మోత్సవాలు భక్తుల భాగస్వామ్యంతో గొప్పగా నిర్వహించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ శ్రీనివాస రావు,ఈ.ఓ పురేందర్, గద్వాల్ తహశీల్దార్ మల్లికార్జున్ మున్సిపల్ కమిషనర్ దశరథ్, ఎక్సైజ్ అధికారి వీరేశ లింగం, సి.ఐ శ్రీను, సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

■ రవాణా శాఖ అధికారి మానస

**వనపర్తి క్రైమ్ జనవరి 31 ప్రభాతవార్త:** నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడి కుటుంబ సభ్యులను కష్టాల పాలు చేయొద్దని జిల్లా రవాణా శాఖ అధికారి మానస సూచించారు. రోడ్డు రవాణా శాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో జనవరి ఒకటి నుండి నెల రోజుల పాటు నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు శనివారంతో ముగిశాయి. నెలరోజులపాటు రెండుశాఖల ఆధ్వర్యంలో రోజుకో కార్యక్రమం చొప్పున నిర్వహిస్తూ ప్రజలను రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత మాసోత్సవాలు ముగింపు కార్యక్రమం ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం నుండి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు.హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వేసుకోవడం తప్పనిసరి పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపటం, లైసెన్స్ లేకుండావాహనాలు నడపటం, మలుపులు చూసుకోకుండా అతివేగంగా వాహనాలు నడపటం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయి అన్నారు. నిబంధనలు పాటించకుండా ప్రమాదాలకు గురి అయివారు ప్రాణాలు పోగొట్టుకోవడమే కాకుండా మిగిలిన కుటుంబ సభ్యులకు కష్టాలు బాధలను మిగిల్చిపోతారని చెప్పారు. అందువల్ల జిల్లాలో ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారిని,





రోడ్డు భద్రత మాసోత్సవాల ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, పోలీసులు

లైసెన్స్,ఇన్స్యూరెన్స్, ఫిట్నెస్ లేకుండానడిపే వాహనాలను గుర్తించి భారీగా జరిమానాలు విధిస్తామని తెలియజేశారు. స్థానిక సి.ఐ.యం. కృష్ణ మాట్లాడుతూ పిల్లలపై చాలా గురుతర బాధ్యతలు ఉన్నాయని, వారితల్లితండ్రులు, అన్నదమ్ములతో సుఖ సంతోషాలతో ఉండాలంటే వారి పెద్దలకు రోడ్డు భద్రత పై చెప్పాల్సిన అవసరం ఉందని అవగాహన కల్పించారు. పిల్లల తల్లిదండ్రులు, అన్నలువాహనాలతో బయటికి వెళ్ళేటప్పుడు హెల్మెట్ మరచిపోవద్దని, సీట్ బెల్ట్ ఖచ్చితంగా ధరించాలని గుర్తు చేయాల్సిన బాధ్యత పిల్లల పై ఉందన్నారు. జిల్లాలో రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై సురేంద్ర, వెహికల్ ఇన్స్పెక్టర్ సైదులు,విద్యార్థులు,ఉపాధ్యాయులు ర్యాలీలో పాల్గొన్నారు.